**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.11.10.2021.**

# <u>టాస్క్‌ఫోర్స్ పోలీస్ వారి ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ అవగాహనా కార్యక్రమం</u>

గత కొంత కాలంగా విజయవాడ నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలలో గంజాయి రవాణా మరియు సేవించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో మాదక ద్రవ్యాల వినియోగం, గంజాయి విక్రయాలు మరియు కొనుగోలు అలాగే గంజాయి సేవించడం ఒక దురలవాటుగా మారిపోయింది. దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు మరియు గౌరవ డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారు దీనిని నిర్మూలించడానికి అన్నిరకాలైన చర్యలు తీసుకోవలసినదిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు విజయవాడ సిటీ టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి శ్రీ డా॥ కె.వి.శ్రీనివాసరావు గారు మరియు వారి సిబ్బందితో ప్రత్యేక దృష్టి సారించి మాదక ద్రవ్యాల వినియోగం, గంజాయి అక్రమ రవాణా మరియు సేవించే వారి గురించి ప్రణాళికను రూపొందించి పలు చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఇందులో భాగంగా ది. 11.10.2021వ తేదీన మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొగల్‌రాజపురం సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సుమారు 500 మంది విద్యార్థులకు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల బారిన పడితే కలిగే అనర్థాల గురించి తెలియజేస్తూ **యాంటీ డ్రగ్స్** అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ అవగాహన కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి శ్రీ డా॥కె.వి.శ్రీనివాసరావు, ఏసిపిలు శ్రీ జి.వి.రమణమూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ, ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్, ఫిజియాలజిస్ట్ శ్రీ డా॥ శంకర్ గార్లు కళాశాల విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కలిగించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ మానవాళి పురోభివృద్ధికి పెనుభూతమైన గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత యొక్క ఆరోగ్యానికి కలిగే నష్టాలను గురించి, భవిష్యత్తులో ఏవిధంగా వారి జీవితాలు పాడవుతాయనే అంశంపై విద్యార్థులకు విపులీకరించడం జరిగింది. డ్రగ్స్ ప్రభావం వలన తల్లిదండ్రులు కష్టపడి చదివించి గొప్పవాళ్ళను చేయాలనుకున్న ఆశలు అడియాశలవుతున్నాయని మరియు వాటి బారిన పడితే భవిష్యత్తు ఏ విధంగా అంధకారం అవుతుందో అవగాహన కలిగిస్తూ, మాదక ద్రవ్యాలు సేవిస్తూ దొరికిన వారిపై చట్టరీత్యా విధించే శిక్షల గురించి తెలియజేయడం జరిగింది.

అలాగే ఈ మాదక ద్రవ్యాలకు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా ఆయా కళాశాలల యాజమాన్యాలు తమ విద్యార్థుల యొక్క ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ, తరచూ యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించాలని, డ్రగ్స్ వినియోగానికి సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసు వారి దృష్టికి తీసుకునిరావాలని కళాశాలల యాజమాన్యాలకు తెలియజేయడం జరిగింది.

--x--